# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 26 ఫిబ్రవరి , 2026 | పేజీలు : 06


## యాదగిరిగుట్టలో వైభవంగా

# బ్రహ్మోత్సవ సంబరాలు



**భక్తి పారవశ్యంలో మునిగితేలిన యాదగిరి క్షేత్రం**

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు క్షేత్ర పాలకుడి సన్నిధిలో కనులపండువగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానం నిర్వహిస్తున్న ధార్మిక, సాహిత్య, సంగీత మహాసభలు భక్తులను ఆధ్యాత్మిక లోకంలో ఓలలాడిస్తున్నాయి. బుధవారం నాటి వేడుకల్లో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఆధ్యాత్మిక చైతన్యం.. కళా నీరాజనం

నేడు జరిగిన మహాసభల్లో భాగంగా ప్రముఖ కళాకారుల ప్రదర్శనలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. హాలియకు చెందిన ప్రముఖ భాగవతార్ శ్రీ చేబ్రోలు నారాయణ దాసు తన హరికథా గానంతో స్వామివారి లీలను భక్తులకు కళ్లకు కట్టినట్లు వివరించారు. భక్తిరసంతో కూడిన ఆయన వాగ్ధాటి సభికులను ఆకట్టుకుంది. హైదరాబాద్‌కు చెందిన సద్గురు అన్నమాచార్య సంకీర్తన అభినయాలయ బృందం వారు ఆలపించిన అన్నమయ్య సంకీర్తనలు క్షేత్రంలో ఆధ్యాత్మిక పరిమళాలను వెదజల్లాయి. హనుమకొండకు చెందిన సద్గురు శివానంద నృత్య మాల కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఉత్సవాలకు ప్రత్యేక శోభను చేకూర్చింది. లయబద్ధమైన పాదముద్రలు, అభినయంతో కళాకారులు నృత్య నీరాజనం అర్పించారు.

**భక్తుల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరాలు :** బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తుల ఆరోగ్యం దృష్ట్యా దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఫిబ్రవరి 18 నుండి ప్రా రంభమైన ఈ వైద్య సేవలు ఫిబ్రవరి 28 వరకు కొనసాగనున్నాయి. ప్రధాన ఆలయ ప్రాంగణం, దేవస్థానం ప్రధాన కార్యాలయం మరియు బస్టాండ్ ఆవరణలో

మెడికవర్ హాస్పిటల్స్ (హైటెక్ సిటీ): ఫిబ్రవరి 28 వరకు నిరంతర వైద్య సేవలు, స్థానిక పి.హెచ్.సి. ఫిబ్రవరి 24 నుండి 26 వరకు మూడు రోజుల పాటు 24 గంటల ఈ ఉచిత వైద్య శిబిరాలు అందుబాటులో ఉన్నాయి. ఈ బ్రహ్మోత్సవ వేడుకలను దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అధికారులు కోరారు.

## స్వపరిపాలన దినోత్సవం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు ఒక్క రోజు అధికారులుగా, నాయకులుగా, ఉపాధ్యాయులుగా తమ బాధ్యతలను నిర్వహించారు. మండల విద్యాధికారిగా మోహన్, ప్రధానోపాధ్యాయులుగా తనుశ్రీ, సర్పంచ్‌గా భాను, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్‌గా వైష్ణవి, ఉపాధ్యాయులుగా విద్యార్థులు వారి పాత్రలను పోషించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజిని కుమారి, ఉపాధ్యాయులు వేణు, సుధాకర్, పద్మ, అంగన్‌వాడీ టీచర్ రేణుక, రమేష్, ప్రమీల, నాంచారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాలను సందర్శన

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం తుర్కలషాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాలను బుధవారం గ్రామ సర్పంచ్ లిల్లి గణేష్ సందర్శించారు. ఈసందర్భంగా ఆమె పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందజేస్తున్నారా లేదా అని ఆరా తీశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణిలకు, బాలింతలకు తగు సూచనలు చేసి ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకునే విధంగా చూడాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మచ్చగిరి, అంగన్‌వాడీ టీచర్లు గంగాభవాని, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటల పరిశీలన

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ప్రస్తుతం వరి పంట దుబ్బు చేసే దశ నుండి పొట్ట దశకు చేరుకుందని, ఈ దశలో వివిధ తెగుళ్లు వరి పంటను ఆశించినట్లు, ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులు అగ్గితెగులు, ఆకుపచ్చ తెగులు వృద్ధి చెందడానికి అనుకూలంగా ఉన్నాయని, అగ్గి తెగులు పూత దశకు చేరిన పంటల్లో వెన్నుపై అశించినట్లయితే మెడ విరుపు తెగులుగా మారి దిగుబడి నష్టం ఎక్కువగా ఉండే అవకాశాలున్నాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు ఎన్. లింగయ్య, కంపసాగర్ డాక్టర్ శ్రీధర్, సీనియర్ శాస్త్రవేత్త ఎ.రాములమ్మ, గరిడేపల్లి మండల వ్యవసాయశాఖ అధికారి పీతమ్ లు పేర్కొన్నారు. బుధవారం మండలం కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో వరి పంటలను పరిశీలించారు. వరిలో అధిక మోతాదులో మందులను పిచికారి చేస్తే సరైన దిగుబడి వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## దయనీయంగా డబుల్ బెడ్ రూం ఇండ్లు

**ప్రజాపక్షం/మోతె :** డబుల్ బెడ్ రూం ఇండ్లు వచ్చిన సంతోషం లేకుండా కారు చీకట్లో మగ్గుతున్న కాలనీ వాసుల దుస్థితికి నిదర్శనం మండల కేంద్రంతోపాటు విభళాపురం, అప్పన్నగూడెం గ్రామాల్లో డబుల్ బెడ్ రూం ఇండ్ల పరిస్థితి. గత ప్రభుత్వం పేదలను గుర్తించి ఇచ్చిన ఇండ్లు హడావుడిగా ప్రారంభించి చేతులు దులుపుకోగా కనీస సౌకర్యాలైన కరెంట్, త్రాగునీటి సౌకర్యం, సిసి రోడ్లు లేక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వచ్చిపోయే వర్షాలతో నివాసాల చుట్టూ పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి బురదతో కంపు కొడుతున్నాయి. ఈగలు, దోమలు స్వైర విహారం చేస్తున్నాయని, కారు చీకట్లో ఉన్న మాకు పాములు, తేళ్ళ బెడదతో సతమతం అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పలుమార్లు మండల అధికారులకు, గ్రామ పంచాయితీ కార్యదర్శులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. కనీసం గ్రామ పంచాయితీ సిబ్బంది కూడా చెత్తసేకరణకు రావడం లేదని డబుల్ ఇండ్లలో ఎక్కడ వేసిన చెత్త అక్కడే పేరుకపోయి కంపు కొడుతున్నదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. మాకు ఇంటి పన్నులు ఇచ్చి మాకు గ్రామ పంచాయితీ నుంచి సేవలు అందించి కరెంట్, త్రాగు నీరు, సిసి రోడ్లు నిర్మాణం చేయాలని అధికారులను వేడుకుంటున్నారు.

## ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. పట్టణంలోని ఏడు కేంద్రాలైన ప్రభుత్వ జూనియర్ కళాశాల, టీడబ్లుఆర్‌ఎస్ గురుకులం, కేఎల్ఎన్, సినాప్స్, సాకేత, శ్రీఅరోరా, నారాయణ జూనియర్ కళాశాలల్లో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆయా కేంద్రాలకు విద్యార్థులు ముందస్తుగానే చేరుకున్నారు. నిమిషం నిబంధనలను ఇంటర్ బోర్డు సవరించడంతో విద్యార్థులు కాసింత రిలాక్స్‌డ్‌గా కనిపించారు. ఇక గురువారం ప్రారంభం కావాల్సిన ద్వితీయ సంవత్సర పరీక్షలకు ఏర్పాటు పూర్తి చేసినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ ఎస్.మాధవి తెలిపారు. ఇంటర్మీడియట్ జనరల్ విద్యార్థులతో ఒకేషన్ కోర్సులు అభ్యసించే విద్యార్థులకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షల నిర్వహణకు రెవెన్యూ, పోలీసుశాఖల సహకారంతోపాటు పాఠశాల విద్యాశాఖ సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు.

## శ్రీలక్ష్మి నర్సింహస్వామి కళ్యాణ మహోత్సవ కరపత్రం ఆవిష్కరణ

**ప్రజాపక్షం/మునగాల:** మండల పరిధిలోని బరాఖత్‌గూడెం కృష్ణానగర్ గ్రామాల మధ్య ఉన్న రామాపురం రెవిన్యూ పరిధిలోని గుట్టపై నెలకొన్న శ్రీలక్ష్మి నర్సింహ స్వామి తిరుకళ్యాణ మహోత్సవానికి వేలాదిమంది భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దేవాలయ కమిటి సభ్యులు బుధవారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో కరపత్రంను సర్పంచ్ చల్లా గురవయ్యతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మార్చి 3వ తేదీ మద్యాహ్నం 11:35 గంటలకు స్వామి వారి కళ్యాణం నిర్వహించనున్నారు. అనంతరం ఆరువేల మందికి అన్నదాన వితరణ చేయనున్నట్లు దేవాలయ కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కొప్పుల వీరమ్మ, ఉప సర్పంచ్ వేనేపల్లి శైలజరమేష్‌బాబు, వార్డు సభ్యులు వట్టె లింగరాజు, రమనబోయిన రమేష్, కుమ్మరి వెంకన్న, మొలుగూరి నాగరాజు, నాయకులు కాలే సామ్యేలు, చేవుల భరత్, కుందురు పిచ్చిరెడ్డి, చల్లా శేఖర్, రెడ్డిపల్లి రాంబాబు, దేవాలయ కమిటి సభ్యులు మండవ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కిట్స్ మహిళ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

**ప్రజాపక్షం/కోదాడ:** స్థానిక కిట్స్ మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్లపల్లి గాంధీ తెలిపారు. బుధవారం హైద్రాబాద్‌కు చెందిన ప్రముఖ ఉత్పత్తి రంగ కంపెనీ ఐన సుర్యటెక్ సోల్యూషన్ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. సూర్యటెక్ సోల్యూషన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ టిఎస్ ప్రవీణ్, మానవ వనరుల నిర్వహణ అధికారి జె.అనిల్ ఆధ్వర్యంలో మా కళాశాలకు చెందిన 14 మంది బిటెక్ విద్యార్థినులు, డిప్లోమాకు చెందిన 14 మంది విద్యార్థినులు ఎంపికయ్యారు. ఎంపికైన వారికి వార్షిక వేతనం 4లక్షల 50వేలు ఉంటుందని తెలిపారు. ఎంపికైన విద్యార్థినులను కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ చరవాణిలో అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నాగార్జునరావు, టిపివో పుష్పలత, అధ్యాపకులు అభినందించారు.

## మున్సిపల్ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శ

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** స్థానిక మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ మామ స్వామి గత ఆరు రోజుల క్రితం మృతి చెందడంతో ఈ విషయం తెలిసిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పరామర్శించారు. చైర్మన్ నివాసానికి వెళ్లి స్వామి గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చైర్మన్ పావని రమేష్ గౌడ్ దంపతులను కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి, సిపిఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, సిపిఐ నాయకులు ఉడత రామలింగం, కొండూరు విప్లవ్, బద్దుల సుధాకర్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## సరిగా రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు

**ప్రజాపక్షం/అర్వపల్లి :** మండలంలోని పలు గ్రామాలలో రోడ్లు సరిగా లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే నిర్మాణాలు చేపట్టాలని కోరుతూ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి పిడిఎస్‌యు మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్ కుమార్ వినతి పత్రాన్ని బుధవారం హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో అందజేసినట్లు తెలిపారు. జాజిరెడ్డిగూడెం నుండి తుంగగూడెం, జాజిరెడ్డిగూడెం నుండి నల్లగుంట మీదిగా పర్సాయపల్లి స్టేజీ, జాజిరెడ్డిగూడెం నుండి కొత్తగూడెం, జనగాం హైవే నుండి వెల్పుచర్ల, తనంచర్ల, నకిరేకల్ హైవే నుండి బొల్లంపల్లి, అర్వపల్లి నుండి కాసర్లపహాడ్, కొమ్మాల, రామన్నగూడెం నుండి చాకలిగూడెం, కొత్తగూడెం గ్రామాలకు రోడ్డు నిర్మాణం సరిగాలేక ప్రయాణికులు అనేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నట్లు వివరించారు. వెంటనే ఆయా ప్రాంతాలలో రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరినట్లు చెప్పారు.

## మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వరంగల్‌లో ఈనెల 28న జరిగే తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర నాలుగవ మహాసభల గోడపత్రికలను బుధవారం ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభలకు మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఏండ్ల తరబడి తక్కువ వేతనాలతో కనీస కాంట్రాక్ట్ లేబర్ చట్టంలో పొందుపరిచిన హక్కుల్ని పొందకుండా కార్మికులు జీవితాలను గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల రూ.26వేలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా జమ చేయాలన్నారు. కార్మికులకు జాతీయ, అంతర్జాతీయ సెలవులు వర్తింప చేయాలన్నారు. సంఘం అధ్యక్షుడు కొండేటి నాగరాజు, శ్రీను, నక్క శాంతి, నాగమ్మ, కళావతి, దేవకిబాయ్, పూలమ్మ, ఫరీదా పాల్గొన్నారు.

## బుద్ధునితో నా ప్రయాణం నాటకం పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వచ్చే నెల 3న పట్టణంలోని కళాభారతిలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమి వారిచే నిర్వహించే బుద్ధునితో నా ప్రయాణం నాటకం ప్రదర్శనను పురస్కరించుకోని బుధవారం అవంతీపురం జడ్పీహైస్కూల్‌లో మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజికవేత్త డాక్టర్ రాజు, జేవీవీ నాయకులు డాక్టర్ మువ్వా రామారావుల ఆధ్వర్యంలో వచ్చే నెల 3న సాయంత్రం 6గంటలకు నాటకం ప్రదర్శించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో పాల్గొని నాటకాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సామాజికవేత్త డాక్టర్ రాజు, మరో గ్రంధాలయ ఉద్యమ నాయకుడు కస్తూరి ప్రభాకర్, జేవీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, సామాజిక కార్యకర్త ఉదయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పవన్‌కు ఘన సన్మానం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఇటీవల గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన అండర్ 17 సీఎం కప్ పోటీలలో భాగంగా10మీ విభాగంలో గోల్ మెడల్ సాధించిన పెద్దరావులపల్లి గ్రామ వాసి తప్పేట పవన్‌ను బుధవారం పోచంపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఏ పాఠశాలలో చదివి రాష్ట్రస్థాయిలో పథకాన్ని సాధించడం క్రీడాకారులకే స్ఫూర్తి అని అభినందించారు.

## కఠినంగా శిక్షించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** నాగర్‌కర్నూల్ జిల్లాలోని కుమ్మేర గ్రామంలోని శ్రీమల్లన్న స్వామి జాతరలో జరిగిన పసికందు హత్య నింధితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ జనసమితి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు కుంచం చంద్రకాంత్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తాలో తెలంగాణ జనసమితి లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధరావత్ విరేష్ కుమార్, కట్టా సుధాకర్ గౌడ్, జవ్వాజి సతీష్, బచ్చలకూరి గోపి రామకృష్ణ, మాతంగి గోపి, కారింగుల త్రినాథ్, మంగు నాయక్, పిట్టల మురళి లోకేష్ పాల్గొన్నారు.

## వధూవరులకు ఆశీర్వాదం

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండలం దుబ్బాక గ్రామానికి చెందిన పోనుగోటి లింగారావు కుమార్తె వివాహము పట్టణ కేంద్రంలోని గరిక వేదశ్రీ గార్డెన్‌లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశంపాల్గొన్నారు.

## మహిళా శక్తి భవన నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండలం జగత్ పల్లి గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ గీతా మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం మహిళా శక్తి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఏఈ దామోదర్, ఏపీఓ తార్య నాయక్, వార్డ్ మెంబర్స్ ఉడుతల భవాని కోటేష్, కొంతం సరళ కిరణ్, ఫకీరు అక్షయ రాఘవేందర్, ఫకీర యాదిరెడ్డి, సిసి లక్ష్మి , ఉడుతల మంగ, బింగి లతా, నోముల పెంటమ్మ పాల్గొన్నారు.

## బహిరంగ సభ జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** కమ్యూనిస్టు పార్టీ ప్రథమ మహాసభకు వందేళ్ల సందర్భంగా నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి మండారి దేవిడ్ కుమార్ కోరారు. బుధవారం పట్టణంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఫిబ్రవరి 27న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో జరిగే సభ బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, బొల్లె వెంకన్న, సామ నర్సిరెడ్డి, పెద్దింటి అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** మండల కేంద్రంలో ఇంటర్ మొదటి ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా మొదలయ్యాయి. మొదటిరోజు జరిగిన పరీక్షలలో మోడల్ స్కూల్ 201 మంది విద్యార్థులకు గాను 200 మంది హాజరూ ఒక్కరు గైర్హాజరు అయినట్లు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మంచకుండ వెంకన్న తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల 187 మంది విద్యార్థులకు గాను 185 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఇద్దరు ఆబ్సెంట్ అయినట్లు చీఫ్ ఎగ్జామినర్ తులసి పేర్కొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించడం బాధ్యత

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పట్టణ ప్రజలకు వైద్య సేవలు అందించడం వైద్య అధికారులుగా తమ బాధ్యత అని మున్సిపల్ చైర్ పర్సన్ తడక వెంకటేశ్వర్లు వైద్యులకు గుర్తు చేశారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది బుధవారం పురపాలక కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి. శాలువాలతో సన్మానించారు. యాంటి స్నేక్, యాంటీ రెబీస్ వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచాలని కోరారు. 15 వేలకు పైగా జనాభా గల పోచంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా ఏర్పాటు చేసే విధంగా ఎమ్మెల్యే సహకారంతో సంబంధిత మంత్రిని త్వరలోనే కలిసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. 3,8వ వార్డుల కౌన్సిలర్‌లు రావుల జంగయ్య దేవరాయ కుమార్ మండల వైద్యాధికారిని డా.శ్రీవాణి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**ప్రజాపక్షం/వేములపల్లి:** ప్రజలందరికీ వైద్యం అందిస్తూ ప్రజలకు సేవ చేస్తున్న లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఆమనగల్లులో సూర్యాపేట లయన్స్ క్లబ్ సౌజన్యంతో యశోద హాస్పిటల్ డాక్టర్ల బృందం ఏర్పాటుచేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను లయన్స్ క్లబ్ చైర్మన్ మిర్యాల సుధాకర్ తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ చైర్మన్ మిర్యాల సుధాకర్ మాట్లాడుతూ ఈఉచిత మెగా హెల్త్ క్యాంపులో సుమారు 300 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు ఇచ్చామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పిల్లల సందీప్,ఎలికంటి భరత్,ఉపసర్పంచ్ శాలెం రాజు,రామలింగేశ్వర దేవాలయ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్,లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ రేపాల మదన్మోహన్,ఐ హాస్పిటల్ చైర్మన్ దోసపాటి గోపాల్ పాల్గొన్నారు.

## బాలలు సమాజపు అత్యంత విలువైన సంపద

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఎంజీయూ సోషల్ వర్క్ విభాగం , నల్సార్ లా విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ చైల్డ్ అండ్ యూత్ జస్టిస్ సంయుక్తంగా నల్లగొండ జిల్లాలోని బాలల స్థితిగతులపై చేపట్టనున్న అధ్యయనంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్సార్ లా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య శ్రీకృష్ణదేవరావు, ఎంజీయూ ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆచార్య శ్రీకృష్ణదేవరావు మాట్లాడుతూ బాలలు సమాజపు అత్యంత విలువైన సంపద అని, వారి హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఎంజీయూ ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ సమాజ పురోగతికి సామాజిక శాస్త్రల నిరంతర అధ్యయనం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, సీడబ్ల్యూసీ చైర్మన్ చింత కృష్ణ, ఐసీపీఎస్ అధికారి గణేష్, లేబర్ అధికారి రాజు, ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ బాధ్యులు నాగరాజు, సోషల్ వర్క్ విభాగాధిపతి డా. లక్ష్మల్ల మధు, అధ్యాపకులు డాక్టర్ శ్రవణ్,డాక్టర్ నవీన్ కుమార్,నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## తుంగపాడులో బ్రహ్మోత్సవాలు

**నేటి నుంచి మార్చి 3 వరకు**

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని తుంగపాడుగౌరారం గ్రామాల మధ్య వెలసిన శ్రీ ఏకశీలా చలిదోన లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు(జాత) ఈనెల 26 గురువారం నుంచి మార్చి 23 వరకు పంచాహ్నిక దీక్షతో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ వట్టికోటి రవి తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఉత్సవాలు 26వ తేదీ ఉదయం 6.30 గంటలకు అలంకరణ,అఖండ దీపారాధన,రాత్రి 8 గంటలకు స్వామివారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు.మార్చి 1నస్వామివారి రథోత్సవం,చక్రతీర్థంకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భట్టు రవీందర్,కడారి వెంకటయ్య,కోమ్ము కోటమ్మ,తన్నీరు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## అధిక నిధులు కేటాయించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన వెంకన్న డిమాండ్ చేశారు. బుధవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక పిలుపులో భాగంగా సూర్యాపేట కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వికలాంగులకు పెంచుతామని హామీ ఇచ్చిన ఫించన్ రూ.4 వేల నుండి రూ.6 వేలకు పెంచాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అర్వపల్లి లింగయ్య, వెలుగు వనిత, వెంపటి వెంకటేశ్వర్లు, ఉపేంద్ర, శైలజ, లింగయ్య, నలిని, పుల్లన్న, చిరంజీవి, ఇందిరా, రామ్‌కుమార్, సోమయ్య పాల్గొన్నారు.

## పోటీ ప్రపంచంలో ముందుండాలి

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో పిఆర్ఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో మెరిట్ రివిజన్ బుక్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఆర్డిఏ ఏపిడి జంగారెడ్డి హాజరై మాట్లాడుతూ పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చలం పాండురంగారావు మాట్లాడుతూ వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకొని పదో తరగతి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ప్రత్యేకంగా సిద్ధం చేసిన మెరిట్ రివిజన్ పుస్తకాలను రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, డిఆర్డిఏ మండల సిసి విష్ణు, సీపీఐ మండల కార్యదర్శి మాజీ సర్పంచ్ దుబ్బాక భాస్కర్, జర్నలిస్టులు కలకొండ సంజీవ, చిలివేరు సంజీవ పాల్గొన్నారు.

## బహుజనులపై అగ్రకుల దాడులు సరికాదు

**ప్రజాపక్షం/మునగాల:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అండతోటి రాష్ట్రంలో దళిత గిరిజన బహుజనులపై అగ్రకుల పెత్తందారుల దాడుల దౌర్జన్యాలు హత్యలు చేస్తున్నారని, నివారించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఘోరంగా విఫలమయ్యారని తెలంగాణ రజక సంఘం జిల్లా నాయకులు పొనుగోటి రంగా అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం నందు తెలంగాణ బిసి సంఘం, రజక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు సిహెచ్ సీతరాం, గడ్డం వినోద్, పసులులేటి సందీప్, జి.శివ, ఆంజనేయ శర్మ, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గ్రామసర్పంచులకు సన్మానం

**ప్రజాపక్షం/రామన్నపేట :** మండలంలోని వివిధ గ్రామాల గ్రామ పంచాయతీలకు నూతనంగా ఎన్నికైన సర్పంచులైన నీర్నెముల సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి, బోగారం సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్, జనంపెల్లి సర్పంచ్ బండ సరోజ, మునిపంపుల సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం, కుంకుడుపాముల సర్పంచ్ గొలుసుల సత్తయ్య, సూరారం సర్పంచ్ శ్రీనివాస్‌లను రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో సన్మానించారు. సన్మానం చేసిన వారిలో టీజేఎస్ మండల అధ్యక్షులు గడ్డం యాదగిరి, టిడిపి మండల అధ్యక్షులు ఎండి ఫజల్, కాంగ్రేస్ మండల నాయకులు కూనూరు కృష్ణ గౌడ్, బీఎస్పీ మండల అధ్యక్షులు నగరికంటి నరేష్, సిపిఐ మండల నాయకులు శ్రీ రామోజీ నరసింహ చారిపాల్గొన్నారు.

## తప్పుడు రాజకీయాలకు నిరసనగా రెడ్ స్టార్ పార్టీకి రాజీనామా

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** జిల్లాలో పార్టీ అనుసరిస్తున్న తప్పుడు రాజకీయ విధానాలను తీవ్రంగా ఖండిస్తూ సిపిఐ(ఎంఎల్) రెడ్ స్టార్ జిల్లా జిల్లా కార్యదర్శి జక్కుల నరసింహతో పాటు కమిటీ సభ్యులు బి.సత్తయ్య, ఎన్.మార్కొండయ్య, జే.శ్రీరాములు, వి.మల్లయ్య, పి.సైదులు పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.కమ్యూనిస్టు విప్లవకారుల ఐక్యత కోసం మార్క్సిజంమావో ఆలోచనా విధానాన్ని స్వీకరిస్తూ శ్రామిక వర్గ విప్లవ సిద్ధాంతం ఆధారంగా సమ సమాజ స్థాపన దిశగా కృషి చేయనున్నట్లు తెలిపారు. భూమి, భుక్తి, విముక్తి లక్ష్యంగా వ్యవసాయ విప్లవం ఇరుసుగా సాగిస్తూ కార్మిక వర్గ నాయకత్వంలో రైతాంగ పోరాటాలను బలోపేతం చేసి విప్లవ ప్రజా ఉద్యమాన్ని నిర్మించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా వర్గపోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## అంగన్‌వాడీ భవన భూమిపూజ

**ప్రజాపక్షం/రామన్నపేట** : సిరిపురం గ్రామంలో అంగన్వాడి సెంటర్ , హెల్త్ సబ్ సెంటర్‌కు గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యం జ్యోతి, వార్డు సభ్యులు జెల్లా సూర్యకళా శ్రీనాథం, గాదే శంకరయ్య, కూనూరు రమేష్, పున్న వెంకటేశం, పగుడాల లక్ష్మి పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేట మండలం జనంపల్లి గ్రామానికి చెందిన బిజెపి యువ మోర్చా జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి సైదులు తల్లి అక్కినపల్లి శాంతమ్మ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి అక్కన పల్లి సైదులు కుటుంబాన్ని పరామర్శించి శాంతమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరే కంటిమొ గులయ్య, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కన్నె కంటి వెంక టేశ్వర చారి, వార్డ్ మెంబర్లు సుర్వి హరిబాబు, యాదాసు లక్ష్మణ్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 27న జరిగే వందేళ్ల సభను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/నకిరేకల్** : భూమి,భుక్తి, విముక్తి నినా దంతో ముందుకొచ్చిన కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల ప్రయాణంలో ఎన్నో మహత్తర పోరాటాలు చేసిందని, దున్నేవానికే భూమి అనే విప్లవకర నినాదాన్నిచ్చి రైతాంగ ఉద్యమాలను చేసిందని సీపీఐ (యంయల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ పేర్కొన్నారు. ఈనెల 27న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే కమ్యూనిస్టు పార్టీ ప్రథమ మహాస భకు వందేళ్ల సందర్భంగా నిర్వహించే బహిరంగ సభ పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్ర మంలో ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి అంబటి చిరం జీవి,అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కోశాధి కారి గజ్జి రవి,మామిడోజు వెంకటేశ్వర్లు,చెరుకు సైదులు,దైద ఆనంద్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/నకిరేకల్** : మున్సిపాలిటీ పరిధిలోని పాత ఎస్సీ కాలనీకి చెందిన ఊట్కూరు లక్ష్మయ్య అనారో గ్యంతో మృతి చెందారు. బుధవారం టి పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ మృతదేహాన్ని సంద ర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనం తరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దహన సంస్కారాల నిమిత్తం రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట వంటెపాక అంబేద్కర్, వంటెపాక నక్షత్, చేన గాని రాజశేఖర్, పాలడుగు నరేష్ పాల్గొన్నారు.



# బస్వాపూర్ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని సిఎంకు ఎమ్మెల్యే కుంభం వినతి

**ప్రజాపక్షం/యాదాద్రి** : యాదాద్రి భువనగిరి జిల్లా సాగునీటి స్వప్నం, వేలాది ఎకరాల రైతాంగ ఆశా దీపం 'బస్వాపూర్ రిజర్వాయర్' అడ్డంకులు తొలగిం చేందుకు ప్రజాప్రతినిధులు వేగంగా పావులు కదుపు తున్నారు. ప్రాజెక్టు పనులు దాదాపు చివరి దశకు చేరుకున్నా, నిధుల లేమితో నిలిచిపోయిన పనులను పరుగులు పెట్టించేందుకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. ముఖ్యమంత్రిని కలిసిన ఆయన, ప్రాజెక్టు కోసం భూములిచ్చిన నిర్వాసితుల వేదనను మరియు పెండింగ్లో ఉన్న రూ.136 కోట్లు బకాయిల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. 11.39 టీఎంసీల భారీ సామర్థ్యంతో నిర్మితమవుతున్న ఈ రిజర్వాయర్ ద్వారా యాదాద్రి జిల్లాలోని మెట్ట భూములు సస్యశ్యామలం కానున్నాయి. అయితే, గత కొంతకాలంగా ఆర్ అండ్ ఆర్ (పునరావాస) ప్యాకేజీలు అందక నిర్వాసితులు పడుతున్న ఇబ్బం దులను, కాంట్రాక్టర్లకు బిల్లులు రాక పనులు మంద గించిన వైనాన్ని ఎమ్మెల్యే సీఎంకు వివరించారు. ఈ రిజర్వాయర్ పూర్తయితేనే భువనగిరి, ఆలేరు, నకిరే కల్ నియోజకవర్గాల్లోని లక్షలాది ఎకరాలకు సాగు నీటి కష్టాలు తీరుతాయని, ఇది కేవలం మౌలిక సదు పాయాల సమస్య మాత్రమే కాదని, వేలాది రైతు

కుటుంబాల జీవనోపాధి అని ఆయన బలంగా విని పించారు. ఎమ్మెల్యే విన్నపంపై ముఖ్యమంత్రి సాను కూలంగా స్పందించడం జిల్లా ప్రజల్లో కొత్త ఆశలు చిగురింపజేస్తోంది. నిధుల విడుదలకు ప్రాధాన్యత ఇచ్చి, సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టును పూర్తిస్థా యిలో వినియోగంలోకి తెచ్చేలా అధికారులను ఆదేశి స్తామని హామీ లభించినట్లు తెలుస్తోంది. ఏళ్ల నాటి ఈ నిరీక్షణకు త్వరలోనే తెరపడనుందని, బస్వా పూర్ నీళ్లతో జిల్లా పాడిపంటలతో కళకళలాడనుం దని స్థానిక రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది. ఎమ్మెల్యే కుంభం పాటు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తదితరులు ఉన్నారు.

# దళిత మాజీ కౌన్సిలర్‌పై జిల్లా గ్రంథాలయ చైర్మన్ కుమారుడి దాడి

### పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు మాజీ కౌన్సిలర్ నెమ్మాది బాబు

**ప్రజాపక్షం/కోదాడ**: కోదాడ పట్టణ11వ వార్డు మాజీ కౌన్సిలర్, దళితుడు నెమ్మాది బాబుపై జిల్లా గ్రంథాలయ చైర్మన్ కుమారుడు దాడిచేసిన సంఘ టన బుధవారం పట్టణ పరిధిలోని కొమరబండలో చోటు చేసుకుంది. బాధితుడు కుటుంబ సభ్యులు తెలి పిన వివరాల ప్రకారం 2020లో అవసరనిమిత్తం స్థా నిక ప్రజాప్రతినిధి, ప్రస్తుత జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మధ్యవర్తిగా హుజూర్‌నగర్‌కు చెందిన వ్యాపారి వద్ద 70 లక్షల రూపాయలు అప్పు ఇప్పించాడు. అందుకు గానూ కొమరబండ రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 177లో గల 1.08 ఎక రాలు, అనంతగిరి మండల పరిధిలోని వాయిలసిం గారం పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 312లో గల 3.16 ఎకరాల భూమిని మొత్తం 4.19 ఎకరాల భూమిని సదరు వ్యాపారికి తనఖా రిజిస్ట్రేషన్ చేసి నాడు. తిరిగి అప్పు చెల్లించకపోవడం తో ఆయన వడ్డీతో లెక్కకట్టుకని వాయిలసింగారం రెవి న్యూ పరి ధిలోని 3.16 ఎకరాల నా భూమిని ఇతరులకు అమ్ముకున్నాడు. ఇక మిగిలిన కొమరబండ రెవి న్యూ పరిధిలోని 1.8 ఎకరాల భూమిని తనకు తిరిగి రిజిస్ట్రేషన్ చేయించాలని తన భార్య చిన్నమ్మతో కలిసి ఇంటి వద్ద వేడుకున్నాం. ఆ సమయంలో అక్కడే ఉన్న రామారావు పెద్ద కుమారుడు వంగవీటి అంబరీష్ అగ్రహంతో కులం పేరుతో నానా విధా లుగా దూషిస్తూ భూమిని నీకేందుకు రిజిస్ట్రేషన్ చేయాలంటూ తండ్రితో కలిసి దాడి చేశారని కన్నీటి పర్యాంతమయ్యాడు. దళితుడి అయిన నా భూమిని తీసుకుని అప్పు కింద మూడు ఎకరాలు గుంజుకుని

మిగిలిన భూమిని అక్రమించుకునేందుకు తనపై దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు సంవత్సరాల క్రితం తనకు గుండె అపరేషన్ అయిన సంగతి తెలుసు తన గుండెలపై దాడి చేసి, కులంపేరుతో దూషించిన వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు లకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితులు తెలిపారు.

**బాబు నా ఇంటిపైకి వచ్చాడు..**

**వంగవీటి రామారావు జిల్లా గ్రంథాలయ చైర్మన్**

తీసుకున్న అప్పు కట్టమన్నందుకు బాబు కుటుంబ సభ్యులు తన ఇంటిపైకి వచ్చి ఇష్టారీతిగా మాట్లాడా రు. అవసరం ఉందంటే నాకు తెలిసిన వ్యాపారస్తుల ద్వారా అప్పు ఇప్పించిన పాపానికి నాపై, కుటుంబ సభ్యులపై నిందలు మోపడం సరైంది కాదని, అసలు వడ్డీ కట్టి ఇవ్వాల్సిన నగదు చెల్లిస్తే వారు ఎకరం భూమిని రిజిస్ట్రేషన్ చేసేందుకు సిద్ధంగా ఉన్న, వడ్డీ చెల్లించేది లేదని తనకు భూమిని రిజిస్ట్రేషన్ చేయా లంటూ నా ఇంటిపైకి వచ్చి తిరిగి నాపై, కుటుంబ సభ్యులపై ఫిర్యాదు చేయడం సరైంది కాదని, ఈ విష యాన్ని స్థానికుల సమక్షంలో పోలీసులు సమగ్ర విచారణ నిర్వహించి నిజాలను ప్రజలకు వివరించా లన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం

**ప్రజాపక్షం/నలగొండ టౌన్** : ఉచిత కంటి వైద్య శిబి రాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ మాజీ జెడ్పిటిసి,పట్టణ కాంగ్రెస్ అధ్య క్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని 13వ డివిజన్ మర్రిగూ డలో బుధవారం గుమ్ముల జాన్ రెడ్డి జ్ఞాపకార్థం ఫీనిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసు పత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరా న్ని నిర్వహించారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో

500 మంది పాల్గొనగా అవసరం ఉన్నవారికి మందు లతో పాటు,200 మందికి కంటి అద్దాలను అందజే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్ బొజ్జ శంకర్,శంకర కంటి ఆసుపత్రి ఐక్యాంపు ఇన్చార్జి డాక్టర్ బాలరాజు,కాంగ్రెస్‌గ్రామ శాఖ అధ్యక్షుడు గురిజ వెంకన్న గౌడ్, మాలే చంద్రా రెడ్డి, తుమ్మల మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్** : ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవా లని దూపహాడ్ రైతువేదిక క్లస్టర్ పరిధిలోని జల్మాలకుంటలో రైతు లతో మాట్లాడుతూ సర్పంచ్ జామా నాయక్ అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి ప్రణయ్ దూపహాడ్ రైతువేదిక క్లస్టర్ పరిధిలోని జల్మల్‌కుంట, మాచారం, దూపహాడ్ గ్రామాలలో రైతు ఫార్మర్ రిజి స్ట్రేషన్ చేపట్టినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మేరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్‌తో ప్రతి రైతుకు ప్రత్యేకమైన నంబర్ వస్తుందన్నారు. దీనివల్ల కేంద్ర ప్రభుత్వం అందించనున్న ప్రభుత్వ పథకాలు నేరుగా రైతులకు చేరుతాయన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కోసం రైతులు పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు జిరాక్స్ అందజే యాలన్నారు. ఆధార్ మాదిరిగానే దేశంలోని ప్రతి రైతుకు విశిష్ట సంఖ్య ఫార్మర్ ఐడి కార్డు కేటాయిస్తారని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ లూనావత్ వీరమ్మ, పంచాయితీ కార్యదర్శి భరత్, వార్డు మెంబర్లు భూక్య పీక్ల, ఊరి వెంకన్న, భూక్య శ్రీను, ధరావత్ గుజిరి, వీరన్న, మంచ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ స్కూల్ వార్షికోత్సవం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం)** : మండల కేంద్రంలో బ్రిలియంట్ స్కూల్ వార్షికోత్సవం పిఎస్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ న్యాయవాది మహమ్మద్ అబ్దుల్ రహీం, యంఇఓ కొత్త మహాదేవ రెడ్డి మాట్లాడుతూ మండల కేం ద్రంలో యాజమాన్యం ఉత్తమ పాఠశాలను నడుపుతున్నారని అభి నందించారు. పాఠశాల చైర్మన్ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు ఉన్నారని పిల్లలకు మంచి విద్యను అందిస్తున్నామన్నారు. స్థానిక సర్పంచ్ బీసు ధన లక్ష్మి ఉప సర్పంచ్ మజ్జిగ నరేశ్, మాజీ ఎంపిపి పి.హేమలత రాజు, కరస్పాండెంట్ శంతన్ రాజు, ప్రిన్సిపల్ పావని కోటేశ్వరి, మాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

## గ్రామసభలో అభివృద్ధిపై కీలక చర్చ

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్** : మండలంలోని నాగులపాటి అన్నారం గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద గ్రామ సభ నిర్వ హించారు. సర్పంచ్ ముత్తినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చ జరి గింది. ఈ సందర్భంగా కొత్తగా నిర్మించనున్న సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ, మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, కొత్తగా ప్రారం భించనున్న ఉపాధి పనులపై చర్చించారు. గ్రామ పంచాయితీ సెక్ర టరీ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తమ సల హాలు, సూచనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరబోయిన ఉపేంద్ర, లావణ్య, శివరామకృష్ణ, సైదులు, సతీష్, సందీప్, రేణుక, మామిడి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం ఆహారం

**ప్రజాపక్షం/నకిరేకల్** : విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎస్. కిరణ్ కుమార్, ఎంపీడీవో జే. వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం నకిరేకల్ పట్టణంలోని మైనార్టీ బాలికల వసతి గృహాన్ని సందర్శించి స్టోర్ రూమ్ ను పరిశీలించారు. విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలను పరిశీలించి అధికారులు స్వయంగా వడ్డించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలకు మౌలిక వసతులు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. వారి వెంట వసతిగృహం అధికారులు, విద్యార్థినీలు ఉన్నారు.

## బాల్యవివాహాలు చట్ట విరుద్ధం

**ప్రజాపక్షం/వేములపల్లి:** బాల్యవివాహాలు చట్ట విరుద్ధమని ఆమనగల్లు సర్పంచ్ పిల్లల సందీప్ అన్నారు.బుధవారం అంగన్వాడి సూపర్వైజర్ పరిమి రజనీతో కలిసి ఆమనగల్లులోని జిల్లా పరిషత్ హై స్కూల్లో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బాల్యవివాహాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ విద్యాసాగర్,ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎండి అబ్బాస్ అలీ ,ఉపాధ్యాయులు రవికుమార్, పుల్లయ్య, పద్మ, అంగన్వాడి టీచర్లు కాంతమ్మ, అనిత పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి డాకునాయక్‌కు పరామర్శ

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న పానుగోతు డాకు నాయక్ తన విధులు నిర్వర్తించుకొని స్వగ్రామానికి వెళుతుండగా మార్గం మధ్యలో కారు అదుపు తప్పి చెట్టును ఢీకొనడంతో ఆయనకు స్వల్ప గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి వార్డు సభ్యులతో కలిసి డాకునాయక్ ఇంటికి వెళ్ళి ఆయనను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు ఊరే నరేష్, గంట మల్లేష్, బిజిలి లింగం, పర్వతం కొండల్, వస్కుల బక్కులయ్య పాల్గొన్నారు.

## ఎంజియూ ప్రజావాణి నోడల్ అధికారిగా డాక్టర్ మధు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి ఏర్పడిన ప్రజావాణి,మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం విభాగానికి నోడల్ అధికారిగా సోషల్ వర్క్ విభాగ అధ్యాపకుడు డాక్టర్ లక్ష్మల్ల మధును నియమిస్తూ బుధవారం రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి ఉత్తర్వులు జారీ చేశారు.ప్రజావాణిలో ఎంజియూ తాలూకా నమోదయ్యే ఎంజియూ తాలూకా వినతుల పరిశీలన సమస్యలు పరిష్కారానికి నోడల్ అధికారిగా వ్యవహరించనున్నారు.డాక్టర్ లక్ష్మళ్ళ మధు విశ్వవిద్యాలయ పౌర సంబంధాల అధికారిగా సేవలందిస్తున్నారు.ఈసందర్భంగా ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్,రిజిస్ట్రార్ ఆచార్య అలవాల రవి,ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి ఇతర అధికారులు అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## బౌద్ధ భిక్షువులకు స్వాగతం

**ప్రజాపక్షం/చింతపల్లి :** బుద్ధిని పవిత్ర అస్థికలతో బౌద్ధ భిక్షువుల దమ్మ శాంతి పాదయాత్ర బుధవారం మండల పరిధిలోని ధైర్యపురి తాండాకు చేరుకుంది. ఈసందర్భంగా బౌద్ధ భిక్షువులకు స్థానిక ఎస్ఐ రామ్మూర్తి, ధైర్యపురి తాండా గ్రామ సర్పంచ్ వాంకుడోతు అని తాదాస్ ఘనస్వాగతం పలికారు. బుద్ధిస్ట్ సొసైటీ ఇండియా తెలంగాణ అధ్యక్షులు పరంధాములు మాట్లాడుతూ ఈ నెల 2వ తేదీన కర్నాటక గుల్బర్గ సిద్దార్థ విహార్ నుండి ఈ పాదయాత్ర ప్రారంభమయిందన్నారు. బౌద్ధ భిక్షువులకు స్వాగతం పలికిన వారిలో ధైర్యపురితాండా గ్రామస్తులు ఉన్నారు.

# పిఎం సిరి నిధుల దుర్వినియోగంపై జిల్లా స్థాయి అధికారులతో విచారణ జరిపించాలి

**ప్రజాపక్షం/త్రిపురారం :** మండలంలోని బడాయి గడ్డ పాఠశాలలో పీఎం సిరి నిధుల దుర్వినియోగం జరిగిందని ఆరోపిస్తూ, దీనిపై మండల స్థాయి కాకుండా జిల్లా స్థాయి అధికారులతో సమగ్ర విచారణ జరిపించాలని పాఠశాల చైర్మన్ మెగావత్ బుజ్జి మధు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ ను కలిసి ఫిర్యాదు సమర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలకు కేటాయించిన సుమారు రూ.12 లక్షల పీఎం సిరి నిధుల వినియోగంపై అనేక అనుమానాలు ఉన్నాయని తెలిపారు. కలెక్టర్ ఆదేశాలతో విచారణ కమిటీ నియమించబడినప్పటికీ, కమిటీ పారదర్శకంగా వ్యవహరించడం లేదని ఆరోపించారు. పాఠశాలలో జరిగిన ఖర్చుల వివరాలను సమగ్రంగా పరిశీలించకుండా, కొన్ని అంశాలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు.అటెండర్‌కు జీతాలు చెల్లించకపోవడం,అవసరమైన సదుపాయాల అభివృద్ధి పనులు పూర్తి కాకపోవడం వంటి అంశాలు విచారణలో పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, ఫిర్యాదును పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఈ అంశాన్ని అధికారులు సీరియస్‌గా తీసుకుని నిష్పక్షపాతంగా విచారణ జరపాలని గ్రామస్తులు కూడా కోరుతున్నారు.

## ఆరోగ్య పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టడం హర్షనీయం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రభుత్వం అమలు చేయనున్న ఉద్యోగ, పెన్షనర్‌లకు ఆరోగ్య పథకాన్ని చేపట్టడం, కోటి బీమా సదుపాయం కల్పించడం హర్షనీయమని సూర్యాపేట టిజిజెవిసి నాయకులు టిఎన్‌జిఓ ప్రధాన కార్యదర్శి దున్నశ్యాం, టిజిఓ ప్రధాన కార్యదర్శి భూపాల్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పిఆర్‌టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాబోయే రోజుల్లో 51శాతం ఫిట్మెంట్‌తో 1 జూలై 2023 నుండి అమలు అయ్యేలా పిఆర్‌సి, పెండింగ్ డిఏల మంజూరు, పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లుల బకాయిల

చెల్లింపు లాంటి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో పిఆర్‌టియు అధ్యక్షులు టి జితేందర్ రెడ్డి, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పబ్బతి వెంకటేశ్వర్లు, టిపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరన్న, పాండు నాయక్, ఎన్ ఆకాశ వర్మ, డాక్టర్ గోపి, నందిపాటి రవి పాల్గొన్నారు.

## పల్లపు రాజు మృతికి కారణమైన ట్రాక్టర్ యజమాని అరెస్టు

**ప్రజాపక్షం/చివ్వెంల :** మండలంలోని వల్లభాపురం గ్రామ శివారులో జాతీయ రహదారి 65 లోగిలి హోటల్ సమీపంలో ఉన్న శ్రీ శ్రీనివాస్ లైట్‌వెయిట్ బ్రిక్స్‌లో మృతి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ పల్లపు రాజు ఈనెల 23న మృతి చెందగా దీనికి కారకుడు ట్రాక్టర్ యజమాని చల్లా నాగరాజును పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను రూరల్ సిఐ జి. రాజశేఖర్, మండల ఎస్ఐ మహేశ్వర్‌లు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఏపి15 ఏజి 5094 ట్రాక్టర్‌తో రాజు మట్టిని తొక్కిస్తుండగా అదుపుతప్పి ట్రాక్టర్ ఫ్లీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీనిపై మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేసిన పోలీసులు బట్టి యజమాని చల్లా నాగరాజును అదుపులోకి తీసుకున్నారు. ట్రాక్టర్‌కు రిజిస్ట్రేషన్ సమయం అయినప్పటికి రెన్యూవల్ చేయకుండా, ఇన్సూరెన్స్ లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ధర్యాప్తులో తేల్చారు. ఇటుకల ఆర్డర్ ఉందని డ్రైవర్ రాజును పనికి పిలిపించి ప్రమాద స్థితికి కారకుడైనట్లు వారు చెప్పారు. అతడి నుండి ట్రాక్టర్ స్వాధీనం చేసుకోవడంతోపాటు ఒక 5జి రెడ్‌మీ ఫోన్‌ను సీజ్ చేసి కోర్టుకు రిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఐ రత్నం ఉన్నారు.

## వైద్య ఉద్యోగుల సంబరాలు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** వైద్య విధాన పరిషత్ (టివివిపి)ను రద్దు చేసి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీస్ (డిఎస్‌హెచ్)గా మార్చి ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని హర్షిస్తూ జిల్లాకు చెందిన వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు బుధవారం హైదరాబాద్‌లోని వైద్యవిధాన పరిషత్ కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ డాక్టర్ అజయ్ కుమార్, ప్రోగ్రామ్ ఆఫీసర్ విజయ్ కుమార్, డాక్టర్ రావుఫ్ లకు పూలమాలలు వేసి శాలువాలతో ఉద్యోగ జెవిసి నాయకులు ఘనంగా సన్మానించి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెవిసి నాయకులు ఎం మరియమ్మ, మహమ్మద్ యూనస్, సత్య

నారాయణరెడ్డి, బి పాండు, శైలజ, క్రిస్టాఫర్, ఆది లక్ష్మి , పరాబ్ కుమార్, డేవిడ్, వీరేష్ బాబు, బైరా పాక శ్రీనివాస్, అమృతరావు, ఆంజనేయులు, రవి కుమార్, బిక్షపతి, విష్ణు, అలీ, కె వెంకట్‌రెడ్డి, బాబు రావు, మధుసూదన్ రెడ్డి, కరుణాకర్‌లతోపాటు వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పక ధరించాలి

**ప్రజాపక్షం/నాంపల్లి :** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయరాదని,హెల్మెట్ లేకుంటే బంకుల్లో పెట్రోల్ పోయవద్దని ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పక ధరించాలని నాంపల్లి ఎస్ఐ కే లింగారెడ్డి సూచించారు.బుధవారం నాంపల్లి మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తా నందు వాహనదారులకు అవగాహన కల్పించారు.చిన్న చిన్న ప్రమాదాలకు గురై చనిపోతున్నారని తెలిపారు.హెల్మెట్ ధరిస్తే ప్రాణాలు రక్షించుకోవచ్చని, ద్విచక్ర వాహనదారులు,తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాల బారి నుంచి బయటపడవచ్చు అన్నారు.హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## విలువలతో కూడిన విద్యను బోధించాలి

**ప్రజాపక్షం/నలగొండ టౌన్ :** నైతిక విలువలతో కూడిన విద్యాబోధన అందిస్తున్న ఇండియన్ హై స్కూల్ యాజమాన్యానికి ఎంఈఓ కత్తుల అరుంధతి అభినందనలు తెలిపారు. నల్లగొండ పట్టణంలోని శ్రీనగర్ కాలనీ,పానగల్ రోడ్‌లో ఉన్న ఇండియన్ హై స్కూల్‌లో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు పార్టీకి ఎంఈఓ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇండియన్ హై స్కూల్ లో జరిగే విద్యాబోధన మంచి క్రమశిక్షణ, నైతిక విలువలతో నడిపిస్తున్నందుకు స్కూల్ కరెస్పాండెంట్ డా.సుంకరి యాదగిరి ని అభినందించారు. పదవ తరగతి విద్యార్థులకు త్వరలో జరగబోయే వార్షిక పరీక్షలు ఎలా అధిగమించాలో వారు సూచనలు చేశారు.ఈకార్యక్రమంలో స్కూల్ స్టాఫ్, తల్లిదండ్రులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల్లో విషాదం కూలీ లక్ష్మణ్ మృతి

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని రాజ్యా నాయక్ తండ గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తూ ఓ వృద్ధ కూలి కార్మికుడు ఆకస్మికంగా మృతి చెందడం విషాదాన్ని కలిగించింది. గ్రామానికి చెందిన రామావత్ లక్ష్మణ్ బుధవారం ఉదయం భూమి అభివృద్ధి పనులలో భాగంగా రామావత్ రూప్ సింగ్ భూమిలో రాళ్లు ఏరుతున్న క్రమంలో అస్వస్థకు గురై కిందపడిపోయారు. ఈ ఘటనను గమనించిన తోటి కూలీలు వెంటనే స్పందించి సీపీఆర్ చేసి,108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.కొద్దిసేపటికి ఘటనాస్థలానికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది లక్ష్మణ్‌ను పరిశీలించగా మృతిచెందినట్లు ధృవీకరించారు. విషయం తెలియగానే ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ ద్వారా ఎపిఒకు సమాచారం అందించారు. ఎపిఒ గుంటుక వెంకటేశం, సర్పంచ్ రామావత్ బుజ్జి, టెక్నికల్ అసిస్టెంట్ అంజయ్య సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయాలని కుటుంబ సభ్యులకు సూచించారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కౌన్సిలర్

**ప్రజాపక్షం/హాలియా:** గత వారం హాలియా మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికల్లో రెండో వార్డ్ కౌన్సిలర్ గా పోటీ చేసిన నకిరేకంటి అన్నపూర్ణ సైదులు అవార్డులో తాము గెలిచిన తర్వాత రహదారి వేస్తామని అవార్డు ప్రజలకు హామీ ఇచ్చారు.గెలిచిన అనంతరం స్థానిక ప్రజలు ఈ విషయాన్ని మహిళ కౌన్సిలర్ అన్నపూర్ణ వద్ద ప్రస్తావించగా ఆమె స్పందించారు. సరైన రోడ్డు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వార్డు ప్రజలకు తాను ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చి బుధవారం రోడ్డు పనులు ప్రారంభించారు.

## ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

ప్రజాపక్షం/డిండి; డిండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ఇంటర్ ప్రథమ సంవత్సరం తెలుగు పరీక్షకు మొత్తం 283 మంది విద్యార్థులకు గాను 264 మంది విద్యార్థులు హాజరైనట్లు సిఎస్ పాండురంగనే తెలిపారు. 19 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని అన్నారు. విద్యార్థులకు సౌకర్యాలు కల్పించి పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# వైభవంగా 'ఉత్సవాల దేవుడి' కల్యాణం

## భక్తజన సంద్రమైన పుణ్యక్షేత్రం!

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట** : లోకకళ్యాణార్థం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవం కనులపండువగా జరిగింది. ఉత్సవాల దేవుడిగా ప్రసిద్ధికెక్కిన స్వామివారి దివ్య మంగళ స్వరూపాన్ని, జగన్మాతను కళ్యాణమూర్తులుగా దర్శించుకుని భక్తకోటి తరించింది. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ సాగిన ఈ వేడుకతో క్షేత్రమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

అచ్యుత సౌభాగ్య గోత్రాల కలయికతో లోకశాంతి..

ఈ కళ్యాణ మహోత్సవంలో ప్రధాన ఘట్టమైన గోత్ర ప్రవరల ఉచ్చారణ భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తింది. స్వామివారి అచ్యుత గోత్రం, అమ్మవారి సౌభాగ్య గోత్రాల నామస్మరణతో ప్రకృతి మండలం పులకించింది. ఈ విశిష్ట గోత్రాల కలయిక వల్ల సమస్త ప్రాణికోటికీ శుభం చేకూరుతుందని, ప్రకృతి వైపరీత్యాలు తొలగి లోకం సుభిక్షంగా ఉంటుందని అర్చక స్వాములు ఈ సందర్భంగా వివరించారు.

**ముక్తిదాయకం.. ఈ దివ్య దర్శనం..**

కళ్యాణమంటేనే ఆనందకారకమని భావించే భక్తులు, స్వామివారి కళ్యాణాన్ని వీక్షించడం వల్ల ముక్తి కరతలామలకమని విశ్వసించి భారీ సంఖ్యలో తరలివచ్చారు. అనాదిగా వస్తున్న సంప్రదాయం ప్రకారం, అనేకమంది భక్తులు తమ మొక్కు కళ్యాణాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. జగదానందమును కలిగించమని కోరుతూ సపరివార సమేతంగా విచ్చేసిన దేవతలందరినీ ఆహ్వానించి, వారి శుభాశీస్సులను లోకానికి అందజేసే క్రతువు శాస్త్రోక్తంగా ముగిసింది.

కళ్యాణ విశేషాలు:

**దేవతల సాక్షిగా:** ముక్కోటి దేవతలను ఆహ్వానించి, వారి సమక్షంలో జగత్కళ్యాణం నిర్వహించడం ఈ ఉత్సవంలో ప్రత్యేకతగా నిలిచింది.

**పుణ్య ఫలప్రదం :** ఈ వేడుకలో పాల్గొన్న భక్తకోటికి తీర్థప్రసాదాల వితరణతో పాటు, స్వామివారి ఆశీస్సులు అందాయి.

**భక్తి చైతన్యం** : ఆలయ ప్రాంగణమంతా 'గోవింద' నామస్మరణతో మారుమోగింది, భక్తులు గంటల తరబడి వేచి ఉండి మరీ ఈ అద్భుత ఘట్టాన్ని వీక్షించారు. మొత్తంగా, భక్తకోటిని ఆశీర్వదిస్తూ సాగిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా సంప్రన్నమైంది. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు బట్టర్ సురేంద్ర చార్యులు, ఉత్సవాల నిర్వహించగా వేడుకల్లో దేవస్థానం ఈవో జే.భవాని శంకర్, అనువంశిక ధర్మకర్త భాస్కరాయని నరసింహమూర్తి, కలెక్టర్ ఎం.హనుమంతరావు, డీఈవో దోర్బల భాస్కర శర్మ, ఏఈఓలో ప్రతాప నవీన్ కుమార్ శర్మ, గజ్వేల్ రఘు, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ వాణిభరత్ గౌడ్, వైస్ చైర్ పర్సన్ రమ్య, పర్యవేక్షకులు కలకోట సీతారామాచార్యులు, కే.నటరాజు, మాచర్ల రాజన్ బాబు, వాసం వెంకటేశ్వర్లు, ధీరావత్ రామారావు నాయక్, దొమ్మాట సురేందర్ రెడ్డి, యాదగిరిగుట్ట కౌన్సిలర్లు, బబ్బూరి శ్రీధర్, ముక్కెర్ల మల్లేష్, సాదునేని ధనలక్ష్మి మధుకర్, బూడిద మధు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మంగ సత్యనారాయణ, టౌన్ ప్రెసిడెంట్ బిక్షపతి, నాయకులు పాల్గొన్నారు.






## నూరుశాతం ఉత్తీర్ణత లక్ష్యం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో జిల్లా విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆకాంక్షించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించిన ఓరియంటేషన్, కౌన్సిలింగ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఎలా చదివామన్నది ముఖ్యం కాదని ,పరీక్ష ఎంత బాగా రాశామన్నది ముఖ్యమని అన్నారు. ఈ సంవత్సరం జిల్లాలో ఎస్‌సి సంక్షేమ హాస్టళ్ల నుండి 726 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడీ శశికళ తెలిపారు.

## సమాజ సేవలో ఎన్‌జిఓలు ముందుండాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట** : సమాజసేవలో ఎన్‌జిఓలు ముందుండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. బుధవారం డాక్టర్స్ ఫర్ యు ఎన్‌జిఓ సహకారంతో హెచ్‌సిఎల్ ఫౌండేషన్ విరాళంగా ఇచ్చిన అత్యాధునిక వైద్య పరికరాలను సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనరల్ హాస్పటల్‌కు అత్యాధునిక పరికరాలు అందించిన హెచ్‌సిఎల్ వారికి అభినందనలు తెలుపుతూ వారు డొనేట్ చేసిన అత్యాధునిక వైద్య పరికరాలు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల అదనపు డిఎంఇ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ జయలత, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అదనపు డిఎంఇ డాక్టర్ పి శ్రావణ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ, హెచ్‌సిఎల్ ఫౌండేషన్ అసోసియేట్ డైరెక్టర్ సిమి సూరి, డాక్టర్ చేతన తీర్థహల్లి, డాక్టర్ ప్రవీణ్ కుమార్ గుప్తా పాల్గొన్నారు.

## సోలార్ సిస్టం ఏర్పాట్లపై పరిశీలన

**ప్రజాపక్షం /హాలియా:** పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయుల బోధనా తీరు ..పాఠశాలలో అమర్చిన తాగునీటి కుళాయిలు... మూత్ర శాలలు ఇలా పాఠశాలలో ఉన్న అన్ని సౌకర్యాలపై జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టి ఉపాధ్యాయులకు చెమటలు పట్టించారు. మండలంలోని అనుములలో గల పాఠశాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. అనుముల గ్రామానికి మంజూరైన సోలార్ సిస్టం ఏర్పాటు పై ప్రజలలో ఉన్న వివిధ సందేహాలను అడిగి తీర్చారు. ముందుగా ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ నిధులతో ఏర్పాటుచేసిన అన్ని సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించి అందులో ఉన్న లోపాలకు గల కారణాలను ఉపాధ్యాయులను అడిగారు. పాఠశాలలో శుభ్రత, పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తరగతి గదులు శుభ్రంగా ఉన్నాయా లేదా అని గదులు తిరిగి చూశారు. తాగునీటి కుళాయిలు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అనే అంశంపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరమని వారితో ముచ్చటించి దానిపై అవగాహన కల్పించారు. అనంతరం రెడ్కో ద్వారా పైలెట్ పద్ధతిన అనుముల గ్రామానికి మంజూరైన రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాట్లపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. రూఫ్ టాప్ సోలార్ సిస్టం మంజూరైన గృహ జ్యోతి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి రూట్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు గురించి మహిళలను అడిగారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చింతల చంద్ర రెడ్డి, వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్, తాసిల్దార్ రఘు పాల్గొన్నారు.

**రూఫ్‌టాప్ సోలార్ పనులు వేగవంతం**

పైలట్ పద్ధతిలో ఎంపిక చేసిన గ్రామాల్లో గృహ జ్యోతి లబ్ధిదారులకు అమలు చేస్తున్న రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్ ఏర్పాటు పనులను మార్చి మొదటి వారంలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. బుధవారం కనగల్ మండలంలోని కనగల్ గ్రామంలో టిఎస్ రెడ్‌కో ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు.జిల్లాలో కనగల్, హాలియా,ముదిగొండ గ్రామాలు పైలట్ పద్ధతిలో ఎంపికయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 81 గ్రామాల్లో అమలు చేయనున్న ఈ పథకంలో జిల్లా నుంచి మూడు గ్రామాలు చోటు దక్కించుకున్నాయి.